**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 03.04.2026** **సమయం : 12.30 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. పార్లమెంటులో జన విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు 2026 ఆమోదం పొందడం దేశంలో జీవన సౌలభ్యానికి, వ్యాపార సౌలభ్యానికి పెద్ద ఊపునిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. మాల్దా కేసును ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ జాతీయ దర్యాప్తు సంస్థకు అప్పగించారు.
3. విశాఖపట్నంలోని నావల్ డాక్‌యార్డ్ లో జరిగే అధునాతన స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తారాగిరి ప్రారంభోత్సవ కార్యక్రమానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ రోజు హాజరు అవుతారు .
4. యేసుక్రీస్తును శిలువ వేయడాన్ని గుర్తుచేసుకుంటూ, దేశవ్యాప్తంగా ఈ రోజు గుడ్ ఫ్రైడేను ప్రార్థనలతో పాటిస్తున్నారు.

………………………………………………………………

**జన విశ్వాస్**

పార్లమెంటులో జన విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు 2026 ఆమోదం పొందడం దేశంలో జీవన సౌలభ్యానికి, వ్యాపార సౌలభ్యానికి పెద్ద ఊపునిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ బిల్లు పౌరులకు సాధికారత కల్పించే విశ్వాస ఆధారిత వ్యవస్థను బలోపేతం చేస్తుందని, పాత నియమ నిబంధనలను తొలగిస్తుందని ప్రధానమంత్రి ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇది నేరరహిత్యం ద్వారా కేసుల వేగవంతమైన పరిష్కారాన్ని

డుచిస్తుందని వ్యాజ్యాల భారాన్ని తగ్గిస్తుందని తెలిపారు . బిల్లు ముసాయిదా రూపకల్పనలో అనుసరించిన సంప్రదింపుల విధానం ప్రశంసనీయమని, పార్లమెంటులో దీని ఆమోదానికి తమ సూచనలు అందించి, మద్దతు తెలిపిన వారందరినీ అభినందించారు.

జన విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. నిన్న రాజ్యసభ దీనిని ఆమోదించగా, లోక్‌సభ బుధవారం ఆమోదించింది.

.....NSD

మాల్దా కేసును ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ జాతీయ దర్యాప్తు సంస్థకు అప్పగించారు. ఎన్ఐఏ బృందం ఈరోజు బెంగాల్‌కు వెళ్లనుంది. నిన్న సుప్రీంకోర్టు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించింది.

మాల్దా జిల్లాలో SIR లో పాల్గొంటున్న న్యాయ అధికారులను బందీలుగా పట్టుకున్నారు. ఈ ఘటన ఖండనీయమని కోర్టు పేర్కొంది.దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోనందుకు రాష్ట్ర హోం కార్యదర్శి, పోలీస్ డైరెక్టర్ జనరల్ ఇతర అధికారుల నుండి వివరణ కోరింది. సీబీఐ లేదా ఎన్ఐఏ చేత విచారణకు ఆదేశించాలని, అవసరమైతే కేంద్ర బలగాల సహాయంతో న్యాయాధికారులకు తక్షణ భద్రత కల్పించాలని సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. దీంతో సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. వారు ఏప్రిల్ 6న తమ ప్రాథమిక నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పిస్తారు.

.....NSD

**UNIFIL**

United Nations Interim Force Lebanon యూనిఫిల్ (UNIFIL) లో మోహరించిన ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళాలపై జరిగిన ఇటీవలి దాడులను భారత్ ఖండించింది వారి భద్రతను కాపాడాలని పిలుపునిచ్చింది. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణకు అతిపెద్ద సంఖ్యలో సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న దేశాలలో భారత్ ఒకటని శాంతి పరిరక్షకులపై జరిగే నేరాలకు జవాబుదారీతనం ఉండాలని భారత్ కోరుతోందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ

శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ న్యూఢిల్లీలో మీడియాకు తెలిపారు. ఐక్యరాజ్యసమితి ఆదేశాల మేరకు జరుగుతున్న ఈ శాంతి పరిరక్షక మిషన్లలో భాగంగా యూనిఫిల్‌లో 600 మంది భారతీయ సైనికులు ఉన్నారని, వీరు ప్రపంచ శాంతి, భద్రత కోసం గణనీయమైన కృషి చేశారని జైస్వాల్ చెప్పారు.

బైట్ ..........

......NSD

## NAIDU- RAILWAY STATIONS

తూర్పు తీర రైల్వే జోన్ నుండి ఏడు రైల్వే స్టేషన్లను విశాఖపట్నం కేంద్రంగా ఉన్న దక్షిణ తీర రైల్వే జోన్ కు బదిలీ చేస్తూ రైల్వే బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ స్టేషన్లు ఖుర్దా డివిజన్ పరిధిలోకి వచ్చే ఇచ్చాపురం, పలాసల మధ్య ఉన్నాయని ఆయన ఒక సామాజిక మాధ్యమ పోస్టులో వివరించారు. ఈ విషయంలో తమ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని అవసరమైన ఉత్తర్వులు జారీ చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ లకు, రైల్వే బోర్డుకు ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం ప్రజల తరపున నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

.....NSD

**TN - NOMINATIONS**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో రేపటితో నామినేషన్ల దాఖలు గడువు ముగుస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా నాయకులు ఉత్సాహంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ, డీఎంకే నేతృత్వంలోని సెక్యులర్ డెమోక్రటిక్ అలయన్స్, నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజగం అనే మూడు కూటముల మధ్య ప్రధానంగా

పోటీ నెలకొని ఉంది. తమిళనాడులోని 234 నియోజకవర్గాలకు ఈ నెల 23వ తేదీన ఒకే విడతలో ఎన్నికలు జరుగుతాయి. మే 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

.....NSD

**GOYAL - WTO MINISTERIAL CONFERENCE**

మార్చి 26 నుండి 29 వరకు కెమెరూన్‌లోని యావుండేలో జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ 14వ మంత్రివర్గ స్థాయి సమావేశ ఫలితాలను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయుష్ గోయల్ మీడియాకు వివరించారు. న్యూఢిల్లీలో నిన్న జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... WTO సంస్కరణలు, మత్స్యకార సబ్సిడీలు, పెట్టుబడుల సరళీకరణ, ఈ-కామర్స్, వ్యవసాయం వంటి కీలక అంశాలపై నాలుగు రోజుల సదస్సులో సుదీర్ఘ చర్చలు జరిగినట్లు తెలిపారు. ప్రపంచ వాణిజ్య వ్యవస్థలో చిన్న దేశాల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు అవసరమైన లాజిస్టిక్స్, అనుసంధానం, సరిహద్దు ప్రక్రియలను మెరుగుపరచడం వంటి మూడు కీలక నిర్ణయాలను ఈ సమావేశంలో ప్రకటించినట్లు గోయల్ వెల్లడించారు.

......NSD

**REV. RAJNATH-FRIGATE TARAGIRI**

విశాఖపట్నంలోని నావల్ డాక్‌యార్డ్‌లో జరిగే అధునాతన స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తారాగిరి ప్రారంభోత్సవ కార్యక్రమానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ రోజు హాజరు అవుతారు .ఈ ప్రారంభోత్సవం భారతదేశ తూర్పు తీరప్రాంత వ్యూహాత్మక, సముద్ర ప్రాముఖ్యతను చెబుతుంది. ఇది ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలను బలోపేతం చేస్తూ, పోరాట సంసిద్ధత ,కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించడంపై భారత నౌకాదళ నిరంతర దృష్టిని కూడా ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్ భారత నౌకాదళం, రక్షణ పరిశోధనకు సంబంధించిన పలు అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటారు. అలాగే నగరంలోని కీలక

నౌకాదళ సౌకర్యాలను సమీక్షిస్తారు. ఇంకా, నావల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ లాబొరేటరీని సందర్శిస్తారు.

.....NSD

**PM- SANSKRIT SUBHASHITAM**

విద్య ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ  ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక సంస్కృత సుభాషితాన్ని పంచుకున్నారు. విద్య కేవలం జీవనోపాధి సాధనం మాత్రమే కాదని, జీవితాన్ని సుసంపన్నం చేసే ప్రభావశీల  మాధ్యమమని ప్రధానమంత్రి ఒక సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. విద్య  ఒక అమూల్యమైన ఆస్తి అని, దాని ద్వారానే నేటి యువత ప్రతి రంగంలోనూ కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ దేశానికి కీర్తిని తెస్తున్నారని వివరించారు.

.....NSD

**DAY VP-PM-GOOD FRIDAY**

యేసుక్రీస్తును శిలువ వేయడాన్ని  గుర్తుచేసుకుంటూ, ఈ రోజు దేశవ్యాప్తంగా గుడ్ ఫ్రైడేను ప్రార్థనలతో పాటిస్తున్నారు. చర్చిలలో భక్తులు పెద్ద సంఖ్యలో ప్రత్యేక  ప్రార్థనల్లో పాల్గొంటున్నారు.

ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్  గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రతి ఒక్కరూ Jesus Christ చేసిన త్యాగాన్ని స్మరించుకుంటారని తెలిపారు. ప్రేమ, కరుణ, క్షమ అనే ఆయన శాశ్వత సందేశాన్ని గుర్తు చేసుకోవాలని అన్నారు. యేసు క్రీస్తు జీవితం, బోధనలు వినయం, నిస్వార్థం, నీతి మార్గంలో నడవడానికి అందరికీ ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. సత్యాన్ని నిలబెట్టడం, దయ చూపడం, సమాజంలో సామరస్యాన్ని పెంపొందాలని ప్రార్థించారు.

.....NSD

**PM- GOOD FRIDAY**

గుడ్ ఫ్రైడే ఏసుక్రీస్తు త్యాగానికి గుర్తుగా నిలుస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సామరస్యం, కరుణ, క్షమాగుణం వంటి విలువలను గుడ్ ఫ్రై డే మరింతగా పెంపొందించాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు. సౌభ్రాతృత్వం, ఆశావహ దృక్పథం ప్రతిఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని ఆయన ప్రార్థించారు.

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పవిత్రమైన ఈ రోజున Jesus Christ మానవాళి కోసం తన ప్రాణాలను అర్పించిన త్యాగాన్ని స్మరించుకుంటున్నామని అన్నారు. దయ, విశ్వాసాన్ని బలపరచడానికి, సమాజంలో సామరస్యాన్ని విస్తరించడానికి అందరికీ ప్రేరణనివ్వాలని ఆయన ప్రార్థించారు.

.....NSD

పశ్చిమ ఆసియా సంఘర్షణ శాంతియుతంగా పరిష్కారం కావాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ పిలుపునిచ్చారు. అపారమైన నష్టాన్ని కలుగచేస్తూ , ఆర్థిక సమస్యలకు కారణమైన యుద్ధాన్ని అమెరికా, ఇజ్రాయెల్ ఆపాలని ఇదే సరైన సమయం అని ఆయన అన్నారు. పొరుగు దేశాలపై దాడులను ఆపాలని ఆయన ఇరాన్‌ను కోరారు. న్యూయార్క్ లోని భద్రతా మండలి వెలుపల విలేకరులతో మాట్లాడుతూ, గుటెరస్ ఈ యుద్ధం కొనసాగుతున్న కారణంగా ప్రతిరోజు ప్రజలకు కష్టాలు పెరుగుతున్నాయని ఐక్యరాజ్యసమితి పేర్కొంది.

.....NSD

## MORN. IPL

ఇండియన్ ప్రీమియర్ లీగ్ క్రికెట్‌లో, నిన్న రాత్రి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు - కోల్‌కతా నైట్ రైడర్స్ ను 65 పరుగుల తేడాతో

ఓడించింది. ఈరోజు సాయంత్రం 7 గంటల 30 నిమిషాలకు చెన్నైలోని ఎం.ఎ. చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ - పంజాబ్ కింగ్స్ తో తలపడుతుంది.

.....NSD

**MK DP-I 03.04.2026**

**DAY VP-PM-GOOD FRIDAY**

Vice President C P Radhakrishnan said that on the occasion of Good Friday, everyone remembers the sacrifice of Jesus Christ and reflects upon his timeless message of love, compassion and forgiveness. In a social media post, the Vice President said that Jesus Christ's life and teachings inspire everyone to walk the path of humility, selflessness and righteousness. He also prayed that may this day strengthen everyone's resolve to uphold truth, extend kindness and foster harmony in society.

Prime Minister Narendra Modi said that the Good Friday commemorates the sacrifice of Jesus Christ. In a social media post, Mr Modi wished that may this day further deepen the values of harmony, compassion and forgiveness. He also prayed that may brotherhood and hope guide everyone.

Lok Sabha Speaker Om Birla said that on this sacred day, everyone remembers the sacrifice of Jesus Christ, who laid down his life for humanity. In a social media post, Mr Birla prayed that may this day inspire everyone to embrace kindness, strengthen their faith and spread harmony all around.

**<><>ARZOO/0095HRS**

**MK MP-I 03.04.2026**

**PM- SANSKRIT SUBHASHITAM**

Prime Minister Narendra Modi today shared Sanskrit Subhashitam underscoring the importance of education. In a social media post, the Prime Minister said that education is not merely a means of livelihood, but also a powerful medium for enriching one's life. He highlighted that

education is that invaluable asset through which the youth today are bringing glory to the nation by setting new benchmarks in every field.

**<><>ARZOO/0813HRS**

**MK** **MP-I** **03.04.2026**

## NAIDU- RAILWAY STATIONS

Civil Aviation Minister Ram Mohan Naidu shared that the Railway Board has issued orders transferring seven railway stations from East Coast Railway Zone to the South Coast Railway Zone (ScoR) headquartered in Visakhapatnam. Through a social media post, he informed that these stations are located between Ichchapuram and Palasa falling under the Khurda Division. In this regard, on behalf of people of Srikakulam, Andhra Pradesh, Mr Naidu expressed his gratitude to Prime Minister Narendra Modi, Railway Minister Ashwini Vaishnaw and Railway board for considering the request and issuing the necessary orders.

**<><>ARZOO/0817HRS**

**MK::CR** **MP-I** **03.04.2026**

**TN-NOMINATIONS**

In Tamil Nadu with filing of nominations to end on Monday, leaders are enthusiastically taking part in electioneering across the State. The contest is among three alliances that are NDA led by AIADMK, the Secular Democratic Alliance led by DMK and Tamilaga Vetri Kazhagam founded by actor Vijay.

The State is bound for a single phase elections on 23rd of this month in 234 constituencies. Counting will held be on 4th May.

**JOY/ CHENNAI/ MAIL/ 0811HRS**

**MK** **MP-I** **03.04.2026**

## PM- GOOD FRIDAY

On the occasion of Good Friday, Prime Minister Narendra Modi said that the day commemorates the sacrifice of Jesus Christ. In a social media post, the Prime Minister wished that may this day further deepen the values of harmony, compassion and forgiveness. He also prayed that may brotherhood and hope guide everyone.

**<><>ARZOO/0824HRS**

**MK::CR MP-I 03.04.2026**

**REV. RAJNATH-FRIGATE TARAGIRI**

Defence Minister Rajnath Singh will attend the Commissioning Ceremony of the advanced stealth Frigate INS Taragiri at the Naval Dockyard in Visakhapatnam today.The commissioning underscores the strategic and maritime significance of India's eastern seaboard. It also reflects the Indian Navy's continued focus on enhancing combat readiness and operational capability, while reinforcing the objectives of Aatmanirbhar Bharat.

Mr Singh will also take part in a series of official engagements related to the Indian Navy and defence research. He will review key naval facilities in the city as part of efforts to assess operational preparedness.

In addition, he will visit the Naval Science and Technological Laboratory, where he is expected to take stock of ongoing research and technological developments. <><>

**Allu Murali/ Vijayawada MAIL/0731HRS**

**GAURAV EP-I 02.04.2026**

**GOYAL - WTO MINISTERIAL CONFERENCE**

Union Commerce and Industry Minister Piyush Goyal today briefed the media on the outcomes of the 14th Ministerial Conference of the World Trade Organization (WTO) held in Yaoundé, Cameroon between 26th to 29th of the previous month. Addressing the media in New Delhi, Mr Goyal said that the four-day conference witnessed intensive deliberations on key global trade issues including WTO reforms, fisheries subsidies, investment facilitation for development, e-commerce, agriculture, and other developmental concerns. He informed that three key decisions were announced during the conference, including measures aimed at strengthening the integration of small economies into the multilateral trading system, with a focus on improving trade logistics, connectivity, and border processes to enhance their participation in global trade.

**AKASHVANI** **REETU SRIVASTAVA :: SUMIT**
**NEWS SERVICES DIVISION**
**ENGLISH - 1005 HRS** **03.04.2026**

**THIS IS AKASHVANI**
THE NEWS READ BY: **SAIRA MUJTABA.**
**(SIGNATURE TUNE)**

**<><><>**

Prime Minister Narendra Modi has said that the passage of the Jan Vishwas (Amendment of Provisions) Bill 2026 in Parliament will give a major boost to Ease of Living and Ease of Doing Business in the country. In a social media post, the Prime Minister said that the Bill strengthens a trust-based framework that empowers citizens and marks the removal of outdated rules and regulations. Mr Modi noted that it will also ensure speedy disposal of cases and reduce litigation burden through decriminalisation. He added that the consultative approach adopted in drafting the Bill is noteworthy and complimented all those who contributed their insights and supported its passage in Parliament.

The Parliament passed the Jan Vishwas (Amendment of Provisions) Bill, with the Rajya Sabha approving it yesterday. The Lok Sabha had passed the Bill on Wednesday.

**<><><>**

Prime Minister and senior BJP leader Narendra Modi will arrive in Puducherry this afternoon to take part in election campaign.Our Correspondent reports that Mr Modi will hold a roadshow and address party workers and the public.

**[V/C - BIBIN S NATH - 24 SECS]**

***The Prime Minister will arrive in Puducherry airport around 4:15 pm. From there, the Prime Minister will proceed to Ajanta Signal junction, the starting point of the roadshow. The roadshow will pass through a stretch of about 1.2 kilometres in Anna salai and conclude near the Kamarajar statue. NDA leaders and candidates will accompany the Prime Minister. He will interact with party workers and supporters along the route, and urging them to support the NDA. Bibin S. Nath, Akashvani News, Puducherry.***

**<><><>**

Defence Minister Rajnath Singh will attend the Commissioning Ceremony of the advanced stealth Frigate INS Taragiri at the Naval Dockyard in Visakhapatnam today.The commissioning underscores the strategic and maritime significance of India's eastern seaboard. It also reflects the Indian Navy's continued focus on enhancing combat readiness and operational capability, while reinforcing the objectives of Aatmanirbhar Bharat.

Mr Singh will also take part in a series of official engagements related to the Indian Navy and defence research.

**<><><>**

Chief Election Commissioner Gyanesh Kumar has handed over the investigation of Malda case to the National Investigation Agency. The NIA team will reach West

Bengal today. Yesterday, the Supreme Court had taken serious note of seven judicial officials engaged in an SIR exercise being taken hostage in Malda district. The court had termed it deplorable and sought responses from the state Home Secretary, Director General of Police, and other officials for their inaction. The apex court directed the Election Commission to order a probe by either the CBI or NIA and to immediately ensure security for judicial officers, including deployment of central forces if required.

The decision has been taken in compliance with the directive of the Supreme Court. They will submit their preliminary report to the apex court on 6th April.

**<><><>**

Christians across the world are observing Good Friday today with solemn prayers, marking the crucifixion of Jesus Christ. Churches are witnessing special services and the Way of the Cross, with devotees gathering in large numbers.

**<><><>**

On the occasion of Good Friday, Prime Minister Narendra Modi said that the day commemorates the sacrifice of Jesus Christ. In a social media post, the Prime Minister wished that may this day further deepen the values of harmony, compassion and forgiveness. He also prayed that may brotherhood and hope guide everyone.

**<><><>**

The South Asian Football Federation U-20 Championship final will be played between defending champions India and Bangladesh in Malé, Maldives today.

**<><><>**

**AND THAT IS THE END OF THIS NEWS BULLETIN.**

**(SIGNATURE TUNE)**

**<><><>**